నమస్తే తెలంగాణ
నాగర్‌కర్నూల్
5 | మహబూబ్‌నగర్, శుక్రవారం 8 నవంబర్ 2024 | NAGARKURNOOL



➡ గద్వాల మండలంలోని శెట్టి ఆత్మకూర్ గ్రామానికి చెందిన మైనర్ బాలికలు గద్వాలలో విద్యను అభ్య సిస్తున్నారు. గత నెలలో ఐదుగురు వ్యక్తులు మై నర్లను పాఠశాల వద్ద దింపుతామని తీసుకెళ్లి వారిని మానసికంగా వేధిం చారు. ఈ విషయం బాధిత కుటుంబాలు పోలీసులకు తెలియజేయండతో పోలీసులు వారిని అరెస్ట్ చేసి జైలుకు పంపారు.

➡ కేటీదొడ్డి మండలంలోని ఓ గ్రామంలో పొలం పనులకు వెళ్తున్న మైనర్‌పై ముగ్గురు యువకులు లైంగికదాడికి పాల్పడగా.. వేధింపులు తాళలేక బాలిక ఆత్మహత్య చేసుకున్నది. దీంతో ఆ కుటుంబం బి డ్డను కోల్పోయి మనో వేదనకు గురైనా ఇటు ప్రజా ప్రతినిధులు కానీ, అటు ప్రభుత్వం కానీ ఆ కుటుం బానికి చేయూతనివ్వలేదు.


➡ గద్వాల పట్టణంలోని అగ్రహారంలో మైన ర్ బాలికను ఓ యువకుడు వేధిం పులకు గురి చేయ గా ఆ కుటుంబం ఇంటి నుంచి బయ టకు రావ డానికి ఇబ్బందులు పడుతున్నది.

➡ ధరూర్ మండలం బూరెడ్డిపల్లి గ్రామంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలికపై ఓ నాయకుడికి చెందిన అనుచరుడు లైంగిక దాడికి పాల్పడగా కేకలు వేస్తూ బయటకు పరుగెత్తడంతో పెద్ద లు రాజీ చేయ డానికి ప్రయ త్నిం చారు. ఈ విషయం సోషల్ మీడియాలో రావడంతో విధిలేని పరిస్థితిలో పోలీసులు కేసు నమోదు చేయాల్సి వచ్చింది.

➡ గద్వాల పట్టణానికి చెందిన సీడ్ ఆర్గనైజర్ ఇంట్లో పని చేస్తున్న మైనర్ బాలికపై దొంగతనం కేసు మోపడం, బాలికను పోలీసులు విచారణ పేరుతో స్టేషన్‌కు పిలిపించడంతో అవమానం భరిం చలేక బాలిక ఆత్మహత్య చేసుకున్నది. ఇది జరిగి 10 రోజులు దాటినా ఇప్పటివరకు సదరు వ్యాపారిని పోలీసులు అరెస్ట్ చేయలేదు. అరెస్ట్‌పై ప్రజాసం ఘాలు, ఇతర పార్టీల నాయకులు ఆందో ళనలు చేసినా ఫలితం లేదు.

➡ ఈ సంఘటనలు మరువ ముందే బుధవారం ఓ ప్రేమోన్మాది తన కూతురిని వేధిస్తుండడం చూసి వేధించవద్దని హెచ్చరిం చిన ఆ యువకుడి తీరు మారక పోవడంతో తండ్రి రైలు పట్టాలపై పడి ఆత్మహత్య చేసుకున్నాడు. బాధిత బాలికకు వేరే యువకుడితో నిశ్చితార్థం కాగా నిశ్చితార్థం చేసుకున్న యువకుడికి ఫోన్‌చేసి నీవు పెళ్లి చేసుకున్నా వదలనని భయభ్రాంతులకు గురి చేశారు. ఈ విషయం తెలుసుకున్న వ్యవ సాయమార్కెట్ చెందిన నాయకుడు పంచాయితీ చేసినా బాలికకు వేధింపులు తప్పలేదు. ఇది అవమానంగా భావించిన తండ్రి ఆత్మహత్య చేసు కోగా ఆ కుటుంబం ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి ఇబ్బందుల పాల వుతున్నారు.

## మనుషులా.. రాక్షసులా?



*జోగుళాంబ గద్వాల జిల్లాలో మైనర్ బాలికలపై వేధింపులు పెరిగాయి. సినిమాలు, సోషల్ మీడియా ప్రభావంతో దానిని అనుసరిస్తూ యువకులు తప్పదోవ పడుతున్నారు. దీంతో గద్వాల నియోజకవర్గంలో అమ్మాయిలు, బాలికలు బయట తిరగాలన్నా.. ఇంటిలో ఒంటరిగా ఉండాలన్నా భయపడుతున్న పరిస్థితి దాపురించింది. ఉన్మాదుల చర్యలతో తల్లిదండ్రులు కడుపు కోత అనుభవిస్తుండగా.. వేధిస్తున్న వారు రాజకీయ నాయకుల అండదండలతో రోడ్లపై దర్జాగా తిరుగుతున్నారు. గతంలో జిల్లా కేంద్రంలోని సరస్వతీ పాఠశాలలో చదువుతున్న హైస్కూల్ విద్యార్థిని లక్ష్మీ, కొట్టం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి ఆసియాబేగంపై జరిగిన లైంగిక దాడి, హత్యతోపాటు గద్వాలను న్యూడ్ కాల్స్‌తో గలీజు పట్టించి వివాహిత మహిళలను బజారుకు ఈడ్చి సభ్య సమాజం తలదించుకునేలా చేశాయి. ఇంత జరుగుతున్నా ఇక్కడి పాలకులకు ఇవేవీ పట్టవు. నేరస్తులను శిక్షించాల్సిన వ్య వస్థలు రాజకీయ నేతల జోక్యంతో మౌనం వహిస్తున్నారన్న ఆరోపణలున్నాయి. దీంతో రెండు నెలల్లో ఐదు ఘటనలు చోటు చేసుకున్నాయి.*

*- గద్వాల, నవంబర్ 7*

- గద్వాల జిల్లాలో మైనర్లపై వేధింపులు
- రెండు నెలల్లోనే ఐదు సంఘటనలు
- బయటకు వెళ్లాలంటేనే జంకుతున్న అమ్మాయిలు
- రాజకీయ నేతల అండదండలతో తప్పించుకుంటున్న వైనం
- పట్టించుకోని పాలకులు
- పోలీసుల తీరుపై ప్రజలు గుస్సా

### పరామర్శలు తప్పా బాధిత కుటుంబాలకు న్యాయమేదీ?

సంఘటన జరి గిన ప్రతిసారి అధికార పార్టీ నాయకులు తప్పా అందరూ బాధిత కుటుం బాలను పరామర్శిస్తున్నారే తప్పా.. ఆ కుటుం బాలకు న్యాయం జరగడానికి ఎవరూ ప్రయ త్నించడం లేదు. దీంతో బాధిత కుటుం బాలు తమ బాధలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాని పరిస్థితి నెలకొన్నది. బిడ్డలను కోల్పోయి, వేధింపులతో ఆ కుటుంబాలు మనో వేదనకు గుర వుతుంటే పరామర్శలు మరింత కుంగదీస్తున్నాయి. ఏదో జరి గింది అని ఊరు దాటని గుట్టును ప్రజా సంఘాలు, పార్టీల నేతలు గుట్టు రట్టు చేస్తున్నారు. గుట్టు రట్టు చేసినా బాధితులకు న్యాయం జరిగిందా అంటే అదీ లేదు. అందుకు ఉదా హరణలు మైనర్ బాలిక రాజేశ్వరి ఆత్మహత్య చేసుకున్న ఘటనలో నిందితుడిని అరెస్ట్ చేయడంలో పోలీసులు విఫలమ వుతున్నారే ఆరోపణలు మూటగట్టుకుంటున్నారు. దీంతో పాటు బుధవారం బిడ్డకు లైంగిక వేధింపులు తాళలేక పరశురాముడు ఆత్మహత్యకు కారకుడైనా యువకు డిని అరెస్ట్ చేయడంలో విఫలమ య్యారు. ఈ ఇద్దరు అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు కావడం వల్లే పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఏది ఏమైనా జిల్లాలో మహి ళలు, బాలికలు రక్షణ లేకుండాపోయింది. అమ్మాయిలను వేధిస్తున్న వారిపై పోలీసులు శిక్ష పడేలా కేసులు నమోదు చేస్తే ఇలాంటి ఘటనలు జరిగే అవకా శాలు తక్కువగా ఉంటాయని బాధిత కుటుం బాలతోపాటు ప్రజలు చర్చిం చుకుంటున్నారు.

# ఉన్మాదులు

## బాలికలకు రక్షణ కరువు

## పాదుకల స్పర్శకు వెళ్దాం.. పాపనాశనం చేసుకుందాం..

- నేడు కురు మూర్తి స్వామి ఉద్దాలోత్సవం
- లక్షలా దిగా తరలిరానున్న భక్తులు



పాదుకలు తయారు చేస్తున్న దళితులు

మూసా పేట/చిన్న చింతకుంట, నవంబర్ 7 : కార్తీక మాసం ప్రారంభమైన రోజు నుంచి ఇండ్లను శుద్ధి చేసుకుంటూ పరమ పవిత్రతో భక్తులు ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న పాదుకల స్పర్శకు సమయం ఆసన్నమైంది. పేదల తిరుపతిగా పేరొందిన కురు మూర్తిస్వామి ఉద్దాల మహోత్సవం శుక్రవారం నిర్వహించనున్నారు. అందుకు స్థానిక ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డితోపాటు, కలెక్టర్ విజయేందిరబోయి ఆదేశాలతో అధికారులు, పాలక మండలి సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఒక్క రోజే లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉంది. కావున ఉద్దాల ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్పీ కట్టుదిట్టమైన భద్రత ఏ ర్పాట్లు చేశారు. అదేవిధంగా భక్తుల వాహనాలకు సరిపడే విధంగా పా ర్కింగ్ కూడా ఏర్పాట్లు చేశారు. భక్తు లు కూడా సహకరించి కేటాయించిన పా ర్కింగ్ స్థలంలోనే వాహనాలను ని లపాలని అధికారులు, నిర్వాహకులు కోరు తున్నారు.

**పాదుకల స్పర్శ కోసం..**

ఉమ్మడి జిల్లాలో ఎన్నో కుటుం బాలకు కురుమూర్తి స్వామి (వెంకటేశ్వర స్వామి) ఇంటి ఇలవేల్పు.. స్వామి బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన ఉద్దాల ఊరేగిం పునకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు. స్వామి వారి పాదుకల స్పర్శ లభిం చిందంటే చాలు వారి జన్మధన్యమైందని భావిస్తారు. పాదుకల స్పర్శ కోసం భక్తులు దారి పొడవునా పోటీపడ తారు. పాదుక స్పర్శ లభిస్తే చేసిన పాపాలన్నీ తొలగిపోతాయని భక్తుల నమ్మకం. అందుకే ఒక్క ఉద్దాల ఊరేగింపు రోజునే భక్తులు లక్షలా దిగా తరలివ స్తారు.

***ఉద్దాల ఊరేగింపు ఇలా..***

స్వామివారి ఉద్దాల ఊరేగింపు పూజా కార్య క్ర మాలు ఉదయం 8గంటల నుంచే ప్రారం భమవుతాయి. మొదట పల్లమ ర్రిలో భక్తిశ్రద్ధలతో తయారు చేసిన చాటకు ప్రత్యేక పూజలు చేస్తారు. చిన్నవడ్డెమాన్‌లో ఉద్దాల మండపం వరకు ఊరేగింపుగా తీసు కొస్తారు. అక్కడ ఉద్దాల మండపంలో ఆ గ్రామ దళితులతో కలిసి ప్రజా ప్రతినిధులు, పాదుకలు పూజలు చేస్తారు. అనంతరం ఉద్దాలను తీసుకొచ్చిన చాటలో ఉంచి చేతలపై నుంచి తరలి స్తారు. పూజలు ముగిసిన వెంటనే ఉద్దాల స్పర్శ కోసం భక్తులు పోటీ పడతారు. దారి పొడ వునా చాట కింద నుంచి భక్తులు ఊగిపో తారు. ఊరేగింపుగా స్వామివారి ఆలయం వరకు ఉద్దాలను తరలిస్తారు. అక్కడ భక్తుల దర్శనం అనంతరం స్వామి ఆలయానికి పాదుకలను తీసు కెళ్తారు. అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి తిరిగి స్వామివారి ఉద్దాల మండపానికి తరలిస్తారు. ఉద్దాల ఊరేగిం పునకు ఉమ్మడి జిల్లాతోపాటు తెలుగు రా ష్ట్రాలు, కర్ణాటక నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరలి స్తారు. ఎవరికి వారు వారి తాహతుకు తగ్గట్టుగా ఎండ్ల బండ్లు, ఆటోలు, ట్రాక్టర్లు, కార్లు, జీపులు, డీసీఎంలు, లారీలు, బస్సులు, మోటర్ సైకిళ్లు తదితర వాటిపై భక్తులు తరలివ స్తారు.

### కురుమూర్తి ఆలయాభివృద్ధికి రూ.110 కోట్లు

మూసా పేట(చిన్న చింతకుంట), నవంబర్ 7 : కురుమూర్తి ఆల యాభివృద్ధికి ప్రభుత్వం రూ.110 కోట్లు మంజూరు చేసిందని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కురుమూర్తి గుట్టపైకి వెళ్ల డానికి రోడ్డు కోసం ఎలి వేటెడ్ కారి డార్, ఘాట్‌రోడ్డు నిర్మాణానికి సీఎం రేవం త్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్ర మార్క, మంత్రి కోమ టిరెడ్డి వెంక టరెడ్డి నిధులు మంజూరు చేశారన్నారు. ఇందుకుగానూ హైదరా బాద్‌లో వారిని కలిసి ధన్యవా దాలు తెలియ జేసినట్లు వివరిం చారు. ఇటీవల శాశ్వత తాగునీటి సౌకర్యం కోసం రూ.34 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.

**హనుమద్వాహనంపై కురుమూర్తిరాయుడు..**

బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం కురు మూర్తి స్వామి హనుమ ద్వాహనంపై ఊరేగారు. స్వామి, అమ్మవార్ల విగ్రహాలకు ప్రధాన ఆలయంలో పూజలు నిర్వహించి అనంతరం కొండ దిగువనున్న పూలమండపం వరకు ఊరేగించారు. కార్య క్రమంలో ఆలయ చైర్మన్ గౌని గోవర్ధన్‌రెడ్డి, ఈవో మద న్వేశ్వర్ రెడ్డితోపాటు కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

**జాతరలో కట్టుదిట్టమైన చర్యలు : డీఎస్పీ**

కురు మూర్తి స్వామి బ్రహ్మోత్సవాల్లో శుక్రవారం ప్రధాన ఘట్టమైన ఉద్దాలోత్సవంలో అవాం ఛనీయ ఘటనలు చోటుచేసు కోకుండా 600 మంది పోలీసులతో కట్టు దిట్టమైన చర్యలు చేపట్టినట్లు డీఎస్పీ వెంక టేశ్వర్లు తెలిపారు. ముగ్గురు డీఎస్పీలు, సీఐలు 12, ఎస్సైలు 42, ఏఎస్సైలు 100, కానిస్టేబుళ్లు 239, మహిళా కానిస్టేబుళ్లు 79, 121 మంది హోంగార్డులతో బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. అలాగే 100 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి

## కక్షపూరిత రాజకీయాలు మానుకోవాలి

- అధికారం ఎవరికీ శాశ్వతం కాదు
- ఎమ్మెల్సీ నవీన్‌కు మార్‌రెడ్డి
- పాలమూరు జైలులో శ్రీకాం త్‌గౌ డ్‌కు పరామర్శ

మహబూబ్‌నగర్, నవంబర్ 7 : పాలమూరు జిల్లాలో కక్షపూరిత రాజకీయాలు మానుకోవాలని, కాంగ్రెస్ కుట్రలను ప్రజలు గమనిస్తున్నారని, అధికారం ఎవరికీ శాశ్వతం కాదన్న విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే తెలుసుకోవాలని ఎమ్మెల్సీ నవీన్‌కు మార్‌రెడ్డి సూచించారు. గురువారం మహబూ బ్‌నగర్ జైలులో ఉన్న మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సోదరుడు శ్రీకాం త్‌ను బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి పరామర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమా వేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఇండ్ల విషయంలో తప్పుడు పత్రాలు శ్రీకాంత్‌గౌడ్ సృష్టించారని అంటున్నారు. కానీ తాసీల్దార్ రిపోర్టులో ఆ విషయం ఉందా? ఎవరో అనామకులు చెప్పారని ఆయనను అరెస్టు చేశారు. రేపు సీఎం రేవం త్‌రెడ్డి పేరు చెప్తే అలాగే అరెస్ట్ చేస్తారా అని ప్రశ్నిం చారు. మేమంతా ఉద్యమాల నుంచి వచ్చిన వారమని పేదల ప్లాట్లు అమ్ముకొనే నీచమైన స్థితిలో లేమన్నారు. అందులో దివ్యాం గుల వద్ద డబ్బులు తీసుకోవాల్సిన పరిస్థితి శ్రీనివా స్‌గౌడ్ కుటుంబానికి లేదనే విషయం ప్రతిఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. ఇండ్ల పట్టాలు ఇచ్చిది మీరే, నల్లా, కరెంట్ కనెక్షను ఇచ్చింది కూడా అధికారులు కాదా అని గుర్తుచేశారు. అధికార పార్టీ నాయకులు చెప్పినట్లు పోలీసు అధికారులు పనిచేస్తున్నారు. మేము అధికారంలోకి వస్తే చట్టవ్యతిరేకంగా పనిచేసిన అధికారులపై చర్యలు ఉంటాయి. రూ.వేల కోట్ల నిధులు తీసు కొవచ్చి మహబూబ్‌నగర్ పట్టణాన్ని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అభివృద్ధి చేసి జిల్లాకు మంచి పేరు తీసుకువచ్చిన ఆయన కుటుంబాన్ని వేధిస్తున్నారని, రేపు మీరు తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని అధికారులను హెచ్చరించారు. ఇప్పుడున్న స్థానిక ఎమ్మెల్యే పాల మూరు అభివృద్ధికి రూ.వంద కోట్లు అయినా మంజూరు చేయిం చారా? ఒక్క అభివృద్ధి పని నైనా ప్రారంభిం చారా అని ప్రశ్నించారు. వందల కోట్ల నిధులతో అభివృద్ధి పనులు కొనసాగుతుండడగా వాటిని పూర్తి చేయించే పరిస్థితి కూడా లేదన్నారు. కనీసం సర్పంచులకు బిల్లులు ఇవ్వలేని పరిస్థితితో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, మళ్లీ గ్రామపం చాయతీ నిధులు ఇవ్వకుండా మాజీ సర్పం చులను అక్రమంగా అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారని ఆరో పిం చారు. కాంగ్రెస్ పార్టీ ప్రోద్బలంతో పోలీసులు, అధికారులు బీఆర్‌ఎస్ నాయకులపై తప్పులు కేసులు పెట్టడం, జైలుకు పంపడం వంటి చర్యలు చేప డుతున్నారని విమర్శించారు. అయితే ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వస్తాయా ఎప్పుడు కాంగ్రెస్‌ను సాగనం పుదామా అని ఎదురుచూస్తున్నారన్నారు. త్వరలోనే బీఆర్‌ఎస్ ప్రభుత్వం రావడం ఖాయం ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆయన వెంట తెలంగాణ మాజీ సర్పం చుల సంఘం నాయకులు సుర్వి యాదయ్య, ప్రణీల్‌చందర్, మాజీ సర్పం చులు వెంకట్, ప్రతాప్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు బీఆర్‌ఎస్ అండ

- మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి



బీమా చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి

నారాయ ణపేట రూరల్, నవంబర్ 7 : కార్యకర్తలకు బీఆర్‌ఎస్ అండగా ఉంటుందని, కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత తమదని మాజీ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి అన్నారు. ఈ సం దర్భంగా జాజాపూర్‌కు చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త శ్రీకాంత్ ఇటీవల మృతి చెందాడు. బీఆర్ ఎస్‌లో సభ్యత్వం పొందడంతో బీమా పథకం కింద రూ.2ల క్షలు మంజూరు కాగా మృతుడి తండ్రి రమేశ్‌కు నామిని చె క్కును గురువారం అందజేశారు. కార్య క్రమంలో మండ లాధ్యక్షుడు రాములు, వెంకట్రా ములు గౌడ్ వెంకటప్ప, చందులాల్ తదితరులు పాల్గొన్నారు.

## చెంచుల సమస్యలు పరిష్కరించాలి

అమ్రా బాద్ నవంబర్ 7 : చెంచులు తమ సమస్యల సాధన కోసం పలు డిమాండ్లతో ఆగస్టు నెలలో అసెం బ్లీకిపాద యాత్రను చేప ట్టారు. అయినా నెర వేరకపోవడంతో మరో మారు అసెంబ్లీకి పాద యాత్రను తిరిగి కొన సాగించేం దుకు చెంచులు సన్నద్ధమ వుతున్నారు. అందులో భాగంగా మన్న నూర్ గిరిజన భవనంలో గురువారం సమా వేశమ య్యారు. మన్న నూర్ ఐటీడీఏకు ఐఎఫ్‌ఎస్ అధికారిని కాకుండా చెంచుల స్థితిగతులు, సంస్కృతి, జీవన విధానంపై అవగా హన కలి గిన శాశ్వత ఐఏఎస్ అధికారిని నియ మించాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు మొత్తం 31 డిమాండ్లతో కార్యా చరణ సిద్ధం చేసు కొని యాత్ర చేపట్టనున్నట్లు తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు చెంచు పెద్దలు మాట్లాడుతూ ఐటీడీఏను పూర్తి నిర్మాణం చేసి.. ప్రత్యేక అధికారిని నియ మిస్తామని చెప్పి ప్రభుత్వం మాట తప్పిందని ధ్వజమెత్తారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే వంశీకృష్ణ మా సమస్యలపై చిన్న చూపు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఓటు బ్యాంక్ రాజకీయం చేస్తుందని ఆరో పించారు. మా సమస్యలపై ప్రభుత్వం చర్చలు జరపక పోతే మా పోరాటం ఆగదని వారు హెచ్చరిం చారు. కార్యక్రమంలో చెంచులు చిగుర్ల మల్లికార్జున్, చిన్న అంజయ్య, లింగస్వామి, లక్ష్మయ్య, గురువయ్య పాల్గొన్నారు.

### మహిళలకు ఇబ్బందులు...



ఆర్థికంగా వెనుకబ డిన మహి ళలకు మున్సిపాలిటీ ఏర్పాటుతో మరింత ఇబ్బం దులు ఏర్పడతాయి. బ్యాంక్ లోన్లు కూడా సరిగా ఇవ్వరు. ఇప్పుడు ఏ పనికైనా పంచాయతీ దగ్గరకు పోతున్నాం. మున్సిపాలి టీగా ఏర్పడితే మద్దూరుకు పోయి పనులు చేసుకోవాలా, మాకు రేనివట్ల గ్రామ పంచాయతీగానే ఉండాలి.

**– సంద్రుక మంజుల, రెనివట్ల, మద్దూర్ మండలం**

### ఇక గ్రామం అభివృద్ధి శూన్యం



రేనివట్ల గ్రామ పంచాయతీగా ఉంటేనే ఎంతో అభివృద్ధి చేసుకుంటున్నాం. మున్సిపాలి టీగా ఏర్పడితే మా గ్రామం వార్డుగా మారి అభివృద్ధి పూర్తిగా కుంటుబడడం ఖాయం. ప్రస్తుతం కోస్గి మున్సిపాలిటీ పరి ధిలోని గ్రామాల్లో అభివృద్ధి పనులే జర గడం లేదు. అలాంటి పరిస్థితే ఏర్పడుతుంది.

**– భవానీశంకర్, మాజీ సర్పంచ్, రెనివట్ల, మద్దూర్ మండలం**

### ఉపాధిలేక వలస పోతున్నాం.. పన్ను ఎట్లా కడతాం...



గ్రామంలో ఉపాధిలేక ఇప్పటికే వలస పోతున్నాం. మద్దూర్ మున్సిపాలిటీలో రెనివట్ల గ్రామ పంచాయతీ విలీనం చెస్తే మేము చేసే కష్టం మొత్తం పన్నులకే సరిపో తుంది. మేం ఎట్లా బతకాలి, ఇక నుంచి ఇండ్లు కట్టు కోవడం కూడా కష్టంగా మారే పరిస్థితి ఉంటుంది.

**– కరణ్, రెనివట్ల గ్రామం, మద్దూర్ మండలం**

## పురపాలిక వద్దు.. పంచాయతే ముద్దు

మద్దూర్, నవంబర్ 7 : మా గ్రామాన్ని బల్దియాలో విలీనం చేయొద్దని నారాయణ పేట జిల్లా మద్దూరు మండలం రెనివట్ల గ్రామస్తులు డిమాండ్ చేశారు. 'పురపాలిక వద్దు.. పంచాయతే ముద్దు' అంటూ గురువారం రెనివట్ల గ్రామపం చాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేప ట్టారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ అభివృద్ధి మాటున తమ గ్రామాన్ని మద్దూర్ మున్సిపాలి టీలో కల పొద్దన్నారు. ఆ పూటకా పూట సంపా దిం చుకొని కాలం వెల్ల దీస్తున్నామని, ఇప్పుడు మున్సిపాలిటీలో విలీనం చేస్తే తమ బతుకులు ఆగమ వుతాయన్నారు. పన్నులు, నల్లాబిల్లులంటూ తమ నడ్డీ విరిచే ప్రయత్నం చేస్తున్నదంటూ కాంగ్రెస్ సర్కారుపై మండిప డ్డారు. ఇంటి పర్మిషన్ కావాలన్నా.. ఏ చిన్న పని కోసమైనా పనులన్నీ వదులుకొని మున్సిపాలిటీకి వెళ్లాల్సి వస్తుందన్నారు. తమ బతుకులు బాగుప డాలంటూ గ్రామపం చాయ తీగానే ఉండాలని కోరారు. అనంతరం కాడా డైరెక్టర్ వెంకట్‌రెడ్డికి విన తిపత్రం అంద జేశారు.



రెనివట్లలో ధర్నా చేస్తున్న గ్రామస్తులు

### ఇక ఉపాధి పనులు కూడా ఉండవు..



రెనివట్ల ప్రస్తుతం గ్రామ పంచాయ తీగా ఉండడం వల్ల కనీసం ఉపాధి పనులు అయినా చేసు కొని బతుకుతున్నాం. మున్సిపాలిటీలో విలీనం చేస్తే గ్రామంలో ఉపాధి పనులు కూడా ఉండవు. ఇక మేము కష్టం చేసిన డబ్బులన్నీ పన్నులు కట్టడానికే సరి పోతుంది. దీంతో జీవించడం కూడా కష్టంగా మారు తుంది. అందుకే మా గ్రామాన్ని ఎక్కడా కలుపొద్దు గ్రామ పంచాయతీగానే ఉంచాలి.

**– నర్సింహులు, రైతు, రెనివట్ల, మద్దూర్ మండలం**

## స్వైన్‌ఫ్లూ సోకిన వ్యక్తి ఇల్లు పరిశీలన

మక్తల్, నవంబర్ 7 : మక్తల్‌కు చెందిన రిటైర్డ్ ఉద్యోగికి స్వైన్‌ఫ్లూ సోకి హైదరా బాద్‌లో చికిత్స పొందుతున్న విషయం తెలిసిందే. అయితే గురువారం పట్టణంలోని రాఘవేంద్రకాలనీలో ఉండే సదరు వ్యక్తి ఇంటిని, పరిసరాలను డీఎం హెచ్‌వో సౌభా గ్యలక్ష్మి ఆధ్వర్యంలో వైద్య బృందం పరిశీలించి అను మానితులకు పరీక్షలు నిర్వహిం చారు. కాల నీలోని 106 ఇండ్ల వాసులకు పరీక్షలు నిర్వహించినట్లు డీఎంహెచ్‌వో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ విషయం రాష్ట్ర వైద్యారో గ్యశాఖ ద్వారా తమ దృష్టికి రాగానే వెంటనే మక్తల్‌లో సదరు వ్యక్తి నివాసం ఉండే ప్రాంతాల్లో పర్య టించినట్లు తెలిపారు. వ్యాధి సోకిన వ్యక్తి కుటుంబ సభ్యులు నలు గురులో ఎలాంటి లక్షణాలు లేవని తెలిపారు. మిగిలిన ఇద్దరు హైదరాబాద్ బోడుప్పల్‌లో ఉండడంతో వారిలో వ్యాధి లక్షణాలు ఏమైనా ఉన్నాయా? అని తెలుసుకునేందుకు అక్కడి వైద్య బృందానికి సమా చారం ఇచ్చామన్నారు. అనా రోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే వైద్యులను సంప్ర దించాలని కోరారు.



వివరాలు తెలుసుకుంటున్న అధికారులు


## వెయ్యేండ్ల శిల్పాలను కాపాడుకోవాలి

- పురావస్తు పరి శోధకుడు ఈమని శివనా గిరెడ్డి

ఉప్పునుంతల, నవంబర్ 7 : పలు ఆల యాల్లోని వెయ్యేండ్ల నాటి శిల్పాల ను కాపాడుకోవాలని పు రావస్తు పరిశోధకుడు, ప్లిచ్ ఇం డియా సీఈవో డాక్టర్ ఈమని శివనాగిరెడ్డి అ న్నారు. గురువారం మండలంలోని మామిళ్లపల్లి లక్ష్మీ నర్సిం హస్వామి, ఉప్పునుంతలలోని కేదారేశ్వర ఆలయాలను ఆయన పరి శీలిం చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దుందుభీ నదీతీరాన ఉన్న మామిళ్లపల్లి ఆల యానికి కందూరు చోళరాజు గోకర్ణ దేవుడు క్రీ.శ.1127లో కొంత భూ మిని దానం చేసిన వివరాలు ఆలయ ఆవర ణలోని శాసనంలో ఉన్నట్లు తెలిపారు. గరుత్మంతుడు, చాముండి, భైరవ శిల్పా లు శాఖలపై ఉన్న జయ విజయ ద్వారపాలకుల శిల్పాలు వెయ్యేండ్ల చరి త్రకు అద్దం ప డుతున్నాయని చెప్పారు. కట్టడాలు పునఃనిర్మించాలన్నారు. ఘన వైభ వారసత్వాన్ని భావితరాలకు అందించాలని సూచిం చారు. అలాగే ఉప్పునుంతలలోని 900 ఏండ్ల నాటి కేదారేశ్వర ఆలయ గోడలు, ద్వారాలు, స్తంభాలు, శిఖరంపై వేసిన రంగులు ఆలయ ప్రాచీనతకు భంగం కలి గిస్తున్నాయని, ఈ రంగులు తొలగించి ఆల యానికి పూర్వ వైభవం తీసుకు రావాలన్నారు. ఆల యాన్ని పదిల పర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన వెంట పురో హితుడు శ్రీనివాసశర్మ, గ్రామ పెద్దలు రాజుల్‌రావు, అనం తారెడ్డి, జంగిరెడ్డి, జగన్‌మో హన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, అభిలా ష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న నీటి సంపుల ధ్వంసం

జడ్చర్ల, నవంబర్ 7 : మండలంలోని పోలేపల్లి గ్రామ సమీపంలోని సెజ్‌లో ఫార్మా కంపెనీలకు అ క్రమంగా వ్యవసాయ బో రు బావుల నుంచి నీటి తర లిం పునకు ఉప యోగిస్తున్న పాంపాండ్స్ ధ్వంసం చేసే కార్యక్రమం గురువారం కొన సాగింది. మాజీ సర్పంచ్ వ్యవ సాయ పొలం నుంచి హెటిరో ఫార్మాకు సరఫరా చేస్తున్న పైప్‌లైన్‌ను కొంతమేర తొల గించారు. అనంత రం గుండ్లగడ్డతండాలో వ్యవసా బోరు బావుల దగ్గర ఏర్పాటు చేసిన పాంపాండ్స్‌ను ధ్వంసం చేశారు.



పాంపాండ్లను కూల్చి వేయిస్తున్న అధికారులు